
www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 30 మార్చి 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు




మెరుగైన విద్యుత్ సరఫరాకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు
వేసవిలో విద్యుత్ వినియోగం అధికంగా ఉంటుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఫీడ్ ఆఫ్ కాల్స్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, మెరుగైన విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ బి. వెంకట సుబ్బయ్య అధికారులతో సూచించారు. బుధవారం విద్యుత్ భవన్‌లో ఆయన జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్‌తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు అయిన టువంటి జగ`నన్న కాలనీలు, గడపగడపకు మన ప్రభుత్వం, అగ్రికల్చరల్ సర్వీసులు రిలీజ్ చేయడంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి పాల్గొన్నారు


మాట్లాడుతున్న ఎస్ఇ వెంకటసుబ్బయ్య

నెల్లూరు పందెం కోళ్లు సిద్ధం..!

2024 సార్వత్రిక ఎన్నికలకు నెల్లూరు రాజకీయ పందెం కోళ్లు సిద్ధమవుతున్నాయి.. బంగారు బాతుల కోసం వైసిపి, టిడిపి అధినేతలు వ్యూహారచన చేస్తున్నారు. . వ్యాపార రంగాల్లో అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో గుర్తింపు కలిగి, సొమ్ములున్న పేరున్న ఇద్దరు నేతలను సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రస్తుత రాజ్యసభ సభ్యులు వైసిపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ వైసిపి అభ్యర్థిగా రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. నెల్లూరు సిటీ టిడిపి అభ్యర్థిగా పొంగూరు నారాయణ విద్యా సంస్థల అధినేత నారాయణను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.. ఈ ఇద్దరు నేతలను పోటీలో దింపడం వల్ల రాజకీయ, ఆర్థిక, అంగ బలం తోడవుతుందని ఇరు పార్టీలు భావిస్తున్నాయి. ఏం జరుగుతుందో చూడాలి..

- వైసిపి ఎంపి అభ్యర్థి 'వేమిరెడ్డి'
- టిడిపి నెల్లూరు సిటీ ఎంఎల్ఎ అభ్యర్థి 'పొంగూరు'
- అధినేతల ఒత్తిడితో ఆమోదం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి
సింహపురి రాజకీయాలు ఎప్పుడు నూతన ఒరవడి సృష్టిస్తుంటాయి. నెల్లూరు పెద్దల ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆపార్టీ జెండా పట్టు కుంటారని ప్రచారం ఉంది. అందులో భాగంగా ఇపుడు రాష్ట్ర రాజకీయాల్లో నెల్లూరు రాజకీయం ఆసక్తిగా మారింది. ప్రజలను ఆలోజింప చేస్తుంది. ఎన్నికలకు ఏడాది ముందు నుంచే ఎవరు అధి కారంలోకి వస్తారో గ్రహించడం, జెండాలు మారడం పరిపాటిగా ఉంది. ఇపుడు 2024 ఎన్నికలకు వైసిపి, టిడిపి పక్కా వ్యూహం రచిస్తున్నారు. వైసిపి జిల్లాలో గడ్డుపరిస్థితులు ఎదుర్కొంటుంది. పది మంది ఎంఎల్ఎల్లో ముగ్గురు ఎంఎల్ఎలు వైసిపికి దూరమై, టిడిపిలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. మరో ఇద్దరు ఎంఎల్ఎలు పక్కచూపు చూస్తున్నారు. అక్కడ నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో మౌనంగా చూస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలంటే మంచి నేతను రంగంలోకి దింపాలని జగన్ మోహన్‌రెడ్డి భావిస్తున్నారు. ఇటీవల వైసిపిలో సునామీలా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వచ్చారు.2019 ఎన్నికల్లో చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో వైసిపి విజయం వెనుక ఆయన కృషి చాలా ఉంది. అభ్యర్థులకు ఆర్థికంగా సపోర్టు చేయడంతోపాటు, అంతా తానై నడిపారు. జిల్లాలోని ఎక్కువ మంది ఎంఎల్ఎల గెలుపు కోసం ఆయన పనిచేశారు. చిత్తూరు జిల్లాలో రోజా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వంటి నేతలకు బాసటగా నిలిచారు. ఆపార్టీ రెండు జిల్లాల్లో ఘన విజయం సాధించింది. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మితభాషి, స్నేహము, ఇతర పార్టీల నేతలను దూషించడం, అనవసరంగా


వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపి


పొంగూరు నారాయణ

మాట్లాడడం వంటి పనులు చేయకుండా పార్టీ నేతలతోనూ సఖ్యతగా ఉంటున్నారు. గతంలో ఓ స్థాయి నేతలతోనే మాట్లాడేవారు. ఇటీవల కాలంలో ఆయనలో అనేక మార్పులు కనిపిస్తున్నాయి. నెల్లూరు, చిత్తూరు జిల్లాల నేతలు, కార్యకర్తలతో కలిసి పోతున్నారు. మాస్ నాయకుడిగా మారుతున్నారు. అవకాశం ఉన్నప్పుడల్లా తన విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌కు ఆహ్వానించడం, విందు ఏర్పాట్లు చేయడం, అందరితో మంచి చెడుమాట్లాడడం చేస్తున్నారు. ఇదంతా వచ్చే ఎన్నికలకు ట్రయల్‌గా భావిస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయనను నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా రంగంలోకి దింప బోతున్నారు. ఇప్పటికే వేమిరెడ్డిని ఒప్పించినట్లు తెలుస్తోంది. ముందు వద్దు అన్నప్పటికీ ముఖ్యమంత్రి ఒత్తిడి చేసినట్లు విశ్వసనీయ సమాచారం. " అన్నా మీరు పోటీలో ఉంటే జిల్లాలో మంచి ప్రభావం ఉంటుంది. ఎక్కువ మంది గెలుస్తారు " అని చెప్పడంతో అంగీకరించినట్లు తెలుస్తోంది. అందుకు అనుగుణంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. అందరు అభ్యర్థులకు ఆర్థిక సహకారం అందించి, ముందుకు నడుపుతారని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రానున్న ఎన్నికల్లో వైసిపికి ఆయన వేగుచుక్కగా కనిపిస్తున్నారు. టిడిపి మరో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మాజీ మంత్రి నెల్లూరు నారాయణను నెల్లూరు సిటీ నుంచి పోటీలో నిలపాలని ఆపార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో ఇక్కడ నుంచి పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. నెల్లూరు నగరంలో మున్సిపల్ శాఖ మంత్రి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. సుమారు రూ. 5600 కోట్లు ఖర్చుచేశారు. ఆయన పట్ల ఈ నియోజకవర్గ ప్రజల్లో సానుభూతి కనిపిస్తోంది. అందుకే మళ్లీ ఇక్కడ నుంచి నారాయణ పోటీ చేస్తే ఈజీగా గెలుస్తామని ఆపార్టీ భావిస్తోంది. జిల్లాలోని అభ్యర్థుల గెలుపునకు అన్ని విధాల సహకారం అందిస్తారని భావిస్తున్నారు. ఇది ఇప్పటి వరకు సాగుతున్న చర్చ. 2014 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు నారాయణకు ఉత్తరాంధ్ర జిల్లాల బాధ్యత అప్పగించారు. అక్కడ నుంచి టిడిపి భారీ మెజార్టీతో గెలిచింది. టిడిపికి రానున్న ఎన్నికలు చావో రేవో అన్నట్లు సాగనున్నాయి. నారాయణకు కొన్ని జిల్లాల బాధ్యత ఇచ్చి, ఎంఎల్ఎ సీటు ఇవ్వనున్నట్లు చెప్పినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ప్రస్తుతానికి వైసిపి పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి నెల్లూరు సిటీ అభ్యర్థి నెల్లూరు నారాయణ పేర్లు వినిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఏం జరుగుతుందో చూడాలి.


విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు
రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికా కార్యదర్శి జి.ఎస్ ఆర్.కే.ఆర్. విజయ కుమార్‌ను ఏపిజిఈఎ అసోసియేషన్ నాయకులు కలిసి ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను వివరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలనికోరుతూ వినతిపత్రం అందజేశారు. బుధవారం శ్రీ కస్తూర్బా కళాక్షేత్రంలో ఓ కార్యక్ర మానికి హాజరైన ప్రభుత్వ ప్రణాళిక కార్యదర్శిని ఏపిజిఈఎ రాష్ట్ర కార్యదర్శి జి శ్రీని వాసులు రెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శి లు వై రమణారెడ్డి, వై మల్లికార్జున లు కలిసి ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న వివిధ శాఖల ఉద్యోగుల సమ స్యలు వారి దష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా 2021-22,2022-23 ఆర్థిక సంవత్సరాలకు సరెండర్ లీవ్ నగదు విడుదల చేయాలని, వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సరెండర్ లీవ్ నగదు విడుదల జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

సుస్థిర అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి-నెల్లూరు : మానవ అభివృద్ధి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరముందని రాష్ట్ర ప్రణాళిక శాఖ కార్యదర్శి జి.ఎస్ ఆర్.కె.ఆర్. విజయ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక శ్రీ వేంకటేశ్వర కస్తూరిబా కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయి అధికారులతో సుస్థిర అభివృద్ధి, లక్ష్యాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలు, స్పందన పై వర్క్ షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర ప్రణాళిక శాఖ కార్యదర్శి విజయ కుమార్ మాట్లాడుతూ ధనిక, పేదల మధ్య తీవ్రస్థాయిలో ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ఐక్యరాజ్య సమితి 2016-2030 మిలీనియం సమీకత అభివద్ధికి ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. అందులో బాగంగా పేదరికం, ఆకలి నివారించి ఆరోగ్యం, నాణ్యమైన విద్య, పరిశుభ్రమైన తాగు నీరు అందించడం వంటి అంశాలతో కూడిన లక్ష్యాల సాధనకు ప్రపంచ వ్యాప్తంగా 8 అంశాలు, 18 లక్ష్యాలు, 56 సూచికలుతో ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనకు పేదరికం ప్రధాన అడ్డంకిగా మారిందని యునిసేఫ్ గుర్తించి, అందుకు అనుగుణంగా పలు ప్రతిపాదనలతో కూడి సూచికలు అందజేసిందన్నారు. ఏ పని ఎవరి కోసం చేస్తున్నాం, ఎందుకోసం చేస్తున్నాం అని ఆత్మావ లోకనం చేసుకోవాలని, నిజమైన అభివద్ధికోసం


మాట్లాడుతున్న విజయ్‌కుమార్

పని చేస్తున్న అవకాశం వచ్చినందుకు అదష్టంగా భావించి ఇష్టంతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ముందుగా ఎస్.డి.జి లక్ష్యాలను ఎందుకు పెట్టవలసి వచ్చింది, వాటి ఉద్దేశ్యాలను పూర్తిగా అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మానవ అభివద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుచున్నదని, చేపట్టిన సంక్షేమ పథకాలు, పనులు, వాటికి అనుగుణంగా వాటి వివరాలు ప్రతిబింబించడం పై క్షేత్ర స్థాయి అధికారులు దష్టి పెట్టాలని స్పష్టం చేశారు. ముందుగా స్పందన అర్జీల పరిష్కార విధానం శాఖల వారీగా నిర్దేశించిన సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖలకు చెందిన రాష్ట్ర రిసోర్స్ పర్సన్స్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, నగర పాలక సంస్థ కమీషనర్ హరిత, కందు కూరు సబ్ కలెక్టర్ శోభిక, ఆడిషనల్ ఎస్.పి. హిమవతి, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్.డి.ఓ లు మలోల,శీనానాయక్, కరుణకుమారి పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలకు విరాళాలు సేకరణ

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రజా ఉద్యమాల నిర్వహణకు విరివిగా విరాళాలు ఇచ్చి సిపిఎంను ఆదరించాలని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. బుధవారం ప్రజా సమస్యల పై నిరంతరం పోరాడే ఉద్యమాల రథ సారధి సిపిఎం " పజా విరాళాల సేకరణ " కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రజల నుండి విరాళాలు సేకరించారు. కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరంలో ప్రజా సమస్యల పై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇళ్ల నిర్వాసితుల సమస్య, పింఛన్ల రద్దుకు వ్యతిరేకంగా, కార్మికుల సమస్యలపై, మహిళా సమస్యలపై, హైవే నుండి నగరంలోకి వచ్చే జంక్షన్ లలో ఫ్లై ఓవర్ లు ఏర్పాటు చేయాలని, టిడ్కో అపార్ట్మెంట్ లు, జగనన్న స్థలాలు సమస్యల పై నిరంతరం ఆం దోళన కార్యక్రమాలు నిర్వహించామన్నారు.ప్రజా ఉద్యమాలు బలోపేతం చేయుటకు ప్రజల వద్దకు వెళ్లి విరాళాలు సేకరించే కార్యక్రమం నగరంలో నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు తమ


విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

మద్దతు అందించాలని కోరారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి. సూర్య నారాయణ, శాఖ కార్యదర్శి టి. నారాయణ, అన్నం పెంచలయ్య, కర్తం బాబు,ఐ. శేషయ్య పాల్గొన్నారు

'జస్టిస్' చిత్రం సక్సెస్ మీట్

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు సినిమా బ్యానర్ పై దర్శకుడు సల్మాన్ నిర్మించిన జస్టిస్ చిత్రం ఘన విజయం సాధించిన సందర్భంగా కందుకూరు కోటేశ్వర థియేటర్‌లో ఈ చిత్రం సక్సెస్ మీట్‌ను చిత్ర బృందం, జస్టిస్ మూవీ మేనేజింగ్ డైరెక్టర్ చీదెళ్ళ వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వారు మీడియా మిత్రులకు సినిమా యూనిట్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ చిత్ర దర్శకులు సల్మాన్, మ్యూజిక్ డైరెక్టర్ సల్మాన్ ఖాన్, కో డైరెక్టర్ బత్తుల రాజా, చిత్రంలో నటీనటులు అల్లావుద్దీన్, పరంజ్యోతి, చీదెళ్ళ వేణుగోపాల్ రావు, నటీనటులు పాల్గొన్నారు. ఐటమ్ సాంగ్ చేసిన ముంబై వాస్తవ్యులు దీపారాణి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె ఐటమ్ సాంగ్‌కి నత్యం అందరినీ అలరించింది. ప్రేక్షకులు పెద్ద ఎత్తున పాల్గొనీ చిత్ర యూనిట్‌ను అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


సక్సెస్ మీట్‌లోపాల్గొన్న నటులు

'మానుగుంట' నవమి శుభాకాంక్షలు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని తెలిపారు.

శ్రీకాంత్, 'ఇంటూరి' శుభాకాంక్షలు
ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ శ్రీరా మనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని ప్రతిక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపు కోవాలని తెలిపారు. కందుకూరు నియోజకవర్గం ప్రజలకు టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమైన పర్వదినాన్ని అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి -కందుకూరు :పట్టణంలో పలు వాహనాలను తనిఖీ అధికారి షేక్ ఎమ్‌డి రఫీ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తమిళనాడుకు చెందిన కంటైనర్ లారీలను, ఇతర రవాణా వాహనములకు తనిఖీలు నిర్వహిం చారు. సరిఐన ధ్రువపత్రములు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనములకు జరి మానా విధించారు. తనిఖీలలో భాగంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహన యజమాని సరైన ధ్రువపత్రాలు వాహనంలో ఉంచుకోవాలని సూచించారు.



'శ్రీ చైతన్య' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -కందుకూరు : కోటారెడ్డి నగర్‌లోని శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థులు ఐఎన్‌టిఎస్ఓ సెకండ్ లెవెల్ పరీక్షా ఫలితాలలో మంచి ఫలితాలు సాధించారు. స్థానిక పాఠశాలలో బుధవారం జరిగిన అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్ బి సురేష్ మాట్లా డారు. తమ పాఠశాల విద్యార్థులకు పాఠ్యాంశములతో పాటు పోటీ పరీక్షలలో ప్రతిభ చూపేలా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 32 మందికి, 217 మందికి విద్యార్థులు బంగారు బహు మతులు సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఆర్ఐ అనిల్ కుమార్, కోఆర్డినేటర్ శ్రీనివాసులు, అకడమిక్ డీన్ జి బ్రహ్మయ్య ఉన్నారు.

వడ్డీ మాఫీపై అవగాహన

ప్రజాశక్తి -కందుకూరు :పట్టణంలోని 10వ సచివాలయం 17,18 వార్డుల్లో ప్రజలకు వడ్డీ మాఫీ పై పన్ను వసూళ్ల పై అవగాహన కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ఎస్ మనోహర్ మంగళవారం పాల్గొన్నారు. పురపాలక, సచివాలయ సిబ్బందితో పర్యటన చేయడం జరిగింది. శ్రీరామ నవమి రోజు పన్ను వసూళ్ల కొరకు మునిసిపల్ ఆఫీస్ తెరిచి ఉంటుందని తెలిపారు.

శ్రీరామ నవమి వేడుకలు

పొదలకూరు : పట్టణంలోని గాయత్రి విద్యామందిర్‌లో బుధవారం ముందస్తు శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత పాఠశాల ఆవరణమంతా రంగవల్లికలతో నింపారు. అనంతరం పండితుల వేదమంత్రాల నడుమ సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ వీరేపల్లి శ్రీనివాసులు, కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ ఏడుకొండలు పాల్గొన్నారు.

శరవేగంగా పోర్టు అభివృద్ధి పనులు

పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి కరికాల వలెవన్

ప్రజాశక్తి -కందుకూరు : రామాయపట్నం పోర్టు అభివద్ధి పనులు త్వరగా పూర్తి చేసేందుకు ప్రత్యేక దష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కరికాల వలెవన్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు, సబ్ కలెక్టర్ శోభిక, కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డితో కలిసి రామాయపట్నం పోర్టు, తెట్టు వద్ద నిర్మించనున్న విమానాశ్రయం అభివద్ధి పనులు, పునరావాస చర్యల పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కరికాల వల్లవన్ మాట్లాడుతూ రామయపట్నం పోర్టుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, ప్రధానంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, పునరావాస కార్యక్రమాలను వేగంగా పూర్తిచేయాలని, అటవీ భూములను త్వరగా అన్ని అను మతులు పూర్తిచేసి పోర్టు వారికి అందించాలని అధికారులను ఆదేశించారు. తెట్టు వద్ద నిర్మించనున్న విమా నాశ్రయానికి సంబంధించి భూసేకరణపై చర్చించారు. సమీక్షలో జిల్లా అటవీ శాఖాధికారి ఎ. చంద్రశేఖర్, ఏపీఐఐసీ జెడ్ఎం చంద్రశేఖర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం మారుతి ప్రసాద్, సోమశిల ప్రాజెక్టు ఎస్ ఇ వెంకటరమణారెడ్డి, కావలి ఆర్డిఓ శీనా నాయక్, రామాయపట్నం పోర్టు అభివద్ధి సంస్థ ఎండి పి ప్రతాప్, జిఎం నరసింహారావు, ఓ ఎస్ డి ఐవీ రెడ్డి, ఎపిపిఎడిఏ సీఈవో నీరజ్, కందుకూరు తాసిల్దార్ సీతారామయ్య, ఇతర అధికారులు ఉన్నారు.


మాట్లాడుతున్న కరికాల వలెవన్

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు :టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. బుధవారం టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి వ్యవస్థాపక సభ్యులు మాజీ మంత్రి తాళ్లపాక రమేష్ రెడ్డి, అబ్దుల్ అజీజ్ నగర టిడిపి ఇన్‌ఛార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడారు. మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక అనురాధ, విజేత రెడ్డి, జాఫర్ షరీఫ్, పనబాక భూలక్ష్మి, మేకల నరేంద్ర రెడ్డి, పెంచలనాయుడు, కంటే సాయి బాబా, సాబీర్ ఖాన్, గంగాధర్, కువ్వారపు బాలాజీ, తదితరులు పాల్గొన్నారు. నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ అబ్దుల్ అజీజ్, నగర నియోజకవర్గం ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఘన నివాళులర్పించారు. మాజీమంత్రి తాళ్లపాక రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని నర్తకి సెంటర్లో గల ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

కందుకూరు : టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కందుకూరులోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ విగ్ర హానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనం తరం పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు పార్టీ జెండాను ఎగురవేశారు. భారీ కేక్ కట్ చేసి, పార్టీ శ్రేణులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. . ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నేతలు ఉన్నారు.

రాజేష్ కార్యాలయంలో...
తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ రాజేష్ ఆఫీసులో తెలుగుదేశం జెండా ఎగరవేసి తెలుగుదేశం పార్టీపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. భారీగా టిడిపి కార్యకర్తలు ఇంటూరి రాజేష్ కార్యాలయానికి చేరుకున్నారు. 2024లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకొనేందుకు ప్రతి టిడిపి కార్యకర్త నిత్యం కష్టపడాలని తెలుగుదేశం పార్టీ అభిమానులు తెలిపారు.

కందుకూరు మండలం, పందలపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కూనం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే మాట్లాడారు.


నెల్లూరులో ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న టిడిపి నాయకులు


వలేటివారిపాలెంలో..

తోటపల్లిగూడూరు :టిడిపి ఆవిర్భావమే ఓ చారిత్రత్మాక మని ఆ పార్టీ ప్రతినిధులు పేర్కొ న్నారు. బుధవారం స్థానిక తహ శీల్దార్ కార్యాలయం ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద మండల కార్యదర్శి ముత్యాలు శ్రీనివాసులు అధ్యక్షతన టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వేడుకల్లో టిడిపి నాయకులు మద్దిన గోపాలయ్య నాయుడు, మాజీ ఎంపీపీ ఇంగిలాల నిర్మలమ్మ, ఎంపీటీసీ రఘుబాబు, మాజీ ఎంపీటీసీ పాకం వెంకయ్య, సర్పంచ్ ఇంగిలాల వెంకట చైతన్య కుమార్, తోటపల్లి రామ్మోహన్ నాయుడు, ఊటుకూరు అవినాష్, చింత సీతారామయ్య పాల్గొన్నారు.

రాపూరు : పట్టణంలో టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ ముక్తార్ గారి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. పార్టీ నాయకులు .మెంటా నారాయణ. షేక్ అహ్మద్. సిహెచ్ మహేష్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం : మండలంలోని బడేవారిపాలెంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికొండ సింహాద్రి, మాజీ సర్పంచ్ ఇంటూరి రంగారావు, మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం ,మాజీ సొసైటీ ప్రెసిడెంట్ ఉన్నం కోటయ్య ఉన్నారు.

లింగసముద్రం : టిడిపి ఆవిర్భవ దినోత్సవ కార్యక్రమం మండలంలో ఘనంగా నిర్వహించారు. లింగసముద్రంలోను, తిమ్మారెడ్డిపాలెం, యర్రారెడ్డిపాలెం, మొగిలిచర్ల, గంగపాలెం, విశ్వనాథపురం గ్రామాల్లో టిడిపి జెంగాను ఎగరవేశారు. టిడిపి మండల అధ్యక్షులు వేముల గోపాలరావు,విశ్వనాథపురం గ్రామ సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, టిడిపి నాయకులు నీలం బ్రహ్మారెడ్డి,అడపా రంగయ్య,గాలంకి ప్రసాద్,గొల్లపల్లి వెంకటేశ్వర్లు పాల్గొనా్రు.


కందుకూరులో...

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

ప్రజాశక్తి - లింగసముద్రం
మండలంలోని గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపిపి పెన్నా కృష్ణయ్య పేర్కొన్నారు. బుధవారం ఎంపిడిఒ కార్యలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సర్పంచ్‌లు,ఎంపిటిసిలు గ్రామలల్లో ఉన్న నీటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. పెదపవని ఎస్‌సి కాలనీలో మంచి నీటి కోసం బోరును వేయా లని జడ్‌పి టిసి డాక్టర్ చెన్ను నళిని పద్మ చెప్పారు. అన్నెబోయినపల్లిలో డ్రైనేజీ లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ తెలిపారు. విశ్వనాథపురంలో విద్యుత్ సమస్య ఉందని,స్తంభాలు కావాలని గ్రామ సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు ప్రస్తావించారు. రాళ్లపాడు ఎడమ కాలువ పొడగింపు పనులు పదేళ్ల నుంచి ప్రారంభం కావడంలేదని, దానివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని నాగేశ్వరరావు ప్రాజెక్టు ఎఈ దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో ఎంపిడిఓ శ్యాంబాబు,ఎంపిటిసి సభ్యులు,సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిపి పెన్నా కృష్ణయ్య

వేలం కేంద్రంలో సందర్శన

ప్రజాశక్తి -కందుకూరు : తేలిక నేలల ఇన్‌ఛార్జి పోగాకు రీజనల్ మేనేజర్ ఎం లక్ష్మణ రావు, విస్తరణ మేనేజర్ దామోదర్, సురేఖ కందుకూరు 27వ వేలం కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. వారు వేలం జరిగే విధానాన్ని పరిశీ లించారు. కంపెనీల వారిని రైతులకు మంచి ధరలు ఇవ్వాలని కోరారు. రైతులు కూడా హీట్, సాఫ్ట్, న్యూస్ పేపర్ లు లేని బేల్లు తేవాలని, మార్కెట్‌కు అనుగుణంగా బేల్లు తెచ్చుకోవాలని కోరారు. తదుపరి సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేశారు. నిత్యం రైతులకు అందుబాటులో ఉండాలని, వేలం జరిగే తేదీలను ఎప్పటి కప్పుడు తెలపాలని కోరారు.

ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి -గుడ్లూరు :గుడ్లూరు వైద్య ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా బిఎల్ఓ లప్రోసి టీవీ వైద్యాధికారి వెంకట ప్రసాద్ మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ప్రతి ఒక్కరు కషి చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు, చేవూరు నూతన పిహెచ్సి వైద్యాధికారి రాహుల్ కష్ణ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భవనాల్లో చెత్త తొలగింపు

పొదలకూరు :పొదలకూరు పట్టణంలోని నెల్లూరు రోడ్డులో ఉన్న సామాజిక భవనాల్లో బుధవారం పంచాయతీ పాలకవర్గం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించింది. . జ్యోతిరావు పూలే, అంబేద్కర్ భవనాల్లోని పిచ్చి చెట్లు తొలగించారు. భవన ఆవరణాల్లోని చెత్తను తొలగించారు. సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, జడ్పీటీసీ తెనాలి నిర్మలమ్మ, బిట్-1 సచివాలయ కన్వినర్ షేక్ అంజాద్, స్థానిక వార్డు మెంబర్ గుంటి భాస్కర్, వైసీపీ నాయకులు వూకోటి లక్ష్మీ నారాయణ, కోవూరు వెంకటేశ్వర్లు ఉన్నారు.

'చలో ఢిల్లీ' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సంపదనంతా పెట్టుబడి దారులకు, కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మారు బోయిన రాజా, సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ విమర్శిం చారు. ఏప్రిల్ 5 చలో ఢిల్లీ కార్యక్ర మాన్ని పురస్కరిం చుకొని బుధవారం మండలంలో నరుకూరులో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. రాజా, ప్రసాద్ మాట్లాడారు. సిఐటియు మండల నాయకులు వేగూరు వెంకయ్య, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షుడు నాశీన పరశురామయ్య, కమిటీ సభ్యులు వెంకట శేషయ్య, శివ, గణేష్, భాషా, పడుగుపాడు రైల్వే గూడ్స్ షెడ్డు ముఠావర్కర్లు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

'గడప గడపకు మన ప్రభుత్వం'

తోటపల్లిగూడూరు : మండలంలోని కోడూరు పంచాయతిలో ఈ నెల 28న ప్రారంభమైన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం కొనసాగింది. వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రజలను కలుసుకొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి, కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, ఎంపీపీ స్వర్ణలత, కావల్ రెడ్డి రంగారెడ్డి, కావల్ రెడ్డి హరిచంద్రా రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు పంపిణీ

ప్రజాశక్తి -గుడ్లూరు :రాళ్లపాడుకు చెందిన దగ్గు మాటి సుబ్బారావు బసిరెడ్డి పాలెం హై స్కూలు పదో తరగతి పరీక్షలు రాయబోతున్న 47 మంది విద్యార్థులకు సుమారు రూ. 8వేల విలువచేసే పరీక్ష సామాగ్రిని బుధవారం అందజేశారు. పాఠశాల సిబ్బంది సుబ్బారావు అభినందించారు.

తోటపల్లిగూడూరు :తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థుల పట్ల 2016-17 పూర్వ విద్యార్థులు తమ ఔదర్యాన్ని చాటుకున్నారు. మండలంలోని కోడూరు పంచాయతీ చెన్నపల్లెపాలెం హైస్కూల్ పూర్వ విద్యార్థులు భాను తేజ, సాయికుమార్, కార్తీక్,, మనోజ్, స్వాతి, దీపిక, కావ్య, సుభాషిని,, అఖిల, పల్లవి, ఏడుకొండలు అశోక్ తదితరులు 9వ తరగతి చదువుతున్న 130 మంది విద్యార్థులకు రూ. 10 వేలు విలువ చేసే రైటింగ్ ప్యాడ్స్ పెన్నులు, పెన్సిల్స్, జామెంట్రీ బాక్సులు, వితరణంగా అందజేశారు. విద్యార్థుల పట్ల తమ ఓదార్యాన్ని ప్రదర్శించిన పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఫణి కుమార్, శ్రీనివాస్, ప్రసాద్, వాణి, విద్యాధరి, రమణ, ప్రసాద్ ,బుజ్జయ్య, ప్రత్యేకంగా అభినందించారు.

అర్థాంతరంగా ముగిసిన సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎంపిపి పద్మావతి

ప్రజాశక్తి-సీతారామపురం

సమస్యలు లేవనెత్తకుండానే మండల సర్వసభ్య సమావేశం అర్థాంతరంగా ముగిసింది. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చింతలరెడ్డి పద్మావతి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం మ.మ. అనిపించింది. భారీ పోలీసు పర్యవేక్షణలో జరిపిన సర్వసభ్య సమావేశం చప్పగా సాగింది. కనీసం కింది స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులకు ఇతర సభ్యులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా సమావేశాన్ని ఏర్పాటు చేయడం, అంతేకాకుండా సర్వసభ్య సమావేశానికి ముఖ్యమైన మండలస్థాయి అధికారులు హాజరు కాకపోవడం చర్చనీయాంశం. మండలపరిషత్ కార్యాలయ ఎఒ వెంకటేశ్వరరావు సమావేశాన్ని ప్రారంభించారు. అయితే వ్యవసాయ, హౌసింగ్, ఎన్ఆర్ఇజిఎస్ శాఖల అధికారులు మినహా మిగిలిన అన్ని శాఖల అధికారులు ఎవరూ హాజరు కాకపోవడంతో మండలంలో జరిగిన అభివృద్ధి పనులు చేపట్టాల్సిన పనుల గురించి చర్చలు జరగకుండానే సమావేశం ముగిసింది. కనీసం మండలంలో జరిగిన పనులు, ఇర్రెసిన నిధులు గురించి చర్చించడానికి అధికారులు లేకపోవడం వల్ల సమావేశాన్ని మరొక రోజు ఏర్పాటు చేయాలని పిసి అల్లూరు రాజు డిమాండ్ చేశారు. అయినప్పటికీ సమావేశాన్ని తు.తూ. మంత్రంగా కొనసాగించి ముగించారు. మండల సర్వసభ్య సమావేశం జరిగిన తీరుపై సర్వత్ర విమర్శలు వెలువడ్డాయి. మండలస్థాయి అధికారులు అందరూ జిల్లా కేంద్రంలో సమావేశానికి వెళ్లారని కారణం తెలుపుతున్నప్పటికీ సమావేశానికి రావాలని రాలేదని పలువురు అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జెడ్పిటిసి వెదుళ్లపల్లి రమణారెడ్డి, వైస్ ఎంపిపిలు నేలటూరి సారమ్మ, కృష్ణారెడ్డి, ఎంపిటిసిలు పిసి అల్లూరు రాజు, తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ, చిన్నిరెడ్డి వెంకటసుబ్బయ్య, దుగ్గిరెడ్డి లక్ష్మీకాంతమ్మ, కోఆప్టెడ్ మెంబర్ హైదర్ వలీ, సర్పంచులు, పలు అధికారులు పాల్గొన్నారు.

'ఉపాధి' ఉపయోగాలను తెలియజేయండి



ప్రజాశక్తి-నెల్లూరు : నేషనల్ మొబైల్ మానిటరింగ్ సాఫ్ట్‌వేర్ ఎన్ఎంఎంఎస్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలియజేయాలని బుధవారం పార్లమెంట్‌లో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్మికులు ఢిల్లీలో 100 రోజుల ధర్నా నిర్వహించడం, వారి డిమాండ్లను ముందుకు తీసుకెళ్లడం వాస్తవం కాదా అని అడిగారు. అలా అయితే, వారి డిమాండ్ల వివరాలు, వాటి పరిష్కారానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు తెలియజేయాలన్నారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద పనిచేస్తున్న కార్మికులకు మొబైల్ ఖర్చుల కోసం కొంత మొత్తాన్ని ఇవ్వాలని ప్రభుత్వం పరిశీలిస్తోందా, అలా లేనిచో దీనికి గల కారణాలను తెలపాలని ప్రశ్నించారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు



ప్రజాశక్తి-కావలి : డాక్టర్ లక్ష్మీపద్మ రావు విస్సావజ్ఝల బాలుర ఉన్నత పాఠశాల 64వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్ రావు, బీఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వారి భార్య బీద మంజులమ్మ పేరుమీద 10వ తరగతిలో స్కూల్ మొదటి స్థానం పొందిన టి.హర్ష వర్ధన్‌కు రూ.7 వేలు, రెండవ స్థానం పొందిన డి.శివ శంకర్ కు రూ.3 వేలు ప్రోత్సాహక, బహుమతి అందజేశారు. బీఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పి.సుధాకర్, షేక్.ఖాదర్ బాషా, గోళ్ల మురళి లు విద్యార్థులకు, ముఖ్య అతిథులు వై.విజయ్‌శంకర్ రెడ్డి, వి మధుసూదనరావు, దొడ్ల మనోహర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ద్వారకనాథ్ చౌదరి, సమక్షంలో అందజేశారు. 10వ తరగతి విద్యార్థులు, ఏప్రిల్ 3వ తేదీ నుండి జరిగే పబ్లిక్ పరీక్షలలో ఇష్టపడి కష్టపడి బాగా చదువు కొని మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని తెలియజేశారు.

భోజన ప్యాకెట్లు అందజేత



ప్రజాశక్తి-కావలి : నెల్లూరు పట్టణం నివాసులు, సంయుక్త సేవాసంస్థ శాశ్వతదాతలైన కె.శ్రీనివాసరావు-ఎన్‌సి.లలిత దంపతుల కుమారుడు జైసాయిరామ్ భావన్, జ్ఞాపకార్థంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో సర్వాయపాలెం గిరిజన కాలనీలో ఉన్న నిరుపేదలకు చికెన్ బిర్యానీ, అరటి పండ్లతో ఆకలి తీర్చారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నేటి దాతలైన కె.శ్రీనివాసరావు - లలిత దంపతుల కుమారుడు జై సాయిరాం భావన్ దివంగతులై కొన్ని ఏళ్లు గడిచినా నిత్యం తన జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ప్రతినెలా 29వ తేదీన ఎక్కడో ఒక చోట పేదలకు ఆకలి తీరుస్తూ ఎంతో మందికి ఆదర్శంగా ఉన్నారని తెలియజేశారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని సింగనపల్లి అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని మృతదేహాన్ని బేస్ క్యాంప్ సిబ్బంది చూసి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ విశ్వనాథరెడ్డి మృతదేహం ఉన్న స్థలానికి వెళ్లి పరిశీలించి బద్వేల్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన బద్వేల్ పోలీసులు మృతుని బంధువులకు సమాచారం అందించారు. మృతుడు నందిపల్లి గ్రామానికి చెందిన మన్నెం బలరామిరెడ్డని మృతుని భార్య కుమారులు కుమార్తెలు గుర్తించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

శ్రీనివాసులకు నివాళులు

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని తలమంచి పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కొల్లు శ్రీనివాసులు సోమవారం మృతిచెందారు. ఆయన భౌతికకాయానికి టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి నివాళులర్పించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు కోటంరెడ్డి అమరేంద్ర రెడ్డి, జొన్న శివకుమార్, చెముకుల చైతన్య, రావెళ్ల వీరేంద్ర చౌదరి, మణి, రాజగోపాల్ ఉన్నారు.

చిరస్మరణీయుడు నాగూర్‌సాహెబ్ : సిపిఎం

ప్రజాశక్తి-సీతారామపురం

వడదెబ్బ కారణంగా మృతి చెందిన బసినేనిపల్లి మాజీ సర్పంచ్ అగ్నిగుండాల నాగూర్‌సాహెబ్ నాలుగు దశాబ్దాలుగా సిపిఎం పార్టీకి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు సిపిఎం నాయకులు పేర్కొన్నారు. బుధవారం ఆయన అంత్య క్రియలు స్వగ్రామమైన బసినేనిపల్లిలో నిర్వహించారు. ఆయన అంత్యక్రియల్లో పలు నాయకులు ప్రజాసంఘాలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని మాట్లాడారు. నాగూర్ సాహెబ్ 1980వ సంవత్సరంలోనే సిపిఎం పార్టీకి ఆకర్షితులై సభ్యత్వాన్ని తీసుకున్నారని అప్పటి నుండి పేదల పక్షాన పోరాడుతూ అనేక ఆటుపోట్లను ఎదుర్కొం టూ ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచాడ న్నారు. జక్కా వెంకయ్య అల్లూరు ఎంఎల్ఎ గా ఉన్నప్పుడు ఆయన కోటాలో గూడు నీడలేని నిరుపేదలకు 150 కాలనీలు కల్పించిన చరిత్ర నాగూర్ సాహెబ్‌కు దక్కుతుందని తెలియజేశారు. మర్రిపూట్ల రిజర్వాయర్, సీతారామసాగర్ ప్రాజెక్టుల విషయంలో అలుపెరగని పోరాటం చేసిన యోధుడని కొనియాడారు. ప్రస్తుత పాలకులు ప్రభుత్వాలు సీతారామసాగర్‌ను నిర్వీర్యం చేసి కుర్రపల్లి మీదుగా పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్లో కలపడం వల్ల సీతారామపురంను కరువు మండలంగా శాశ్వతంగా ఉంటుందని కరువు నుండి కాపాడాలంటే శాశ్వతంగా నీరు, భూ పంపిణీ వలసలు నివారించడానికి పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించడం, పండించిన పంటకు గిట్టు బాటు ధర కల్పించడం, సీతారామపురం నుండి జలదంకి వరకు నిర్మించిన రైతు భరోసా కేంద్రాలలో పంటను కొనుగోలు చేయాలని అనేక పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి నాగూర్ సాహెబ్ అని గుర్తు చేసుకున్నారు. భూ పంపిణీ కార్యక్రమంలో ఉదయగిరిలో సిపిఎం పార్టీ ఆయన సలహాలతో నడిచిందన్నారు. పోరాటం చేయడంలో ప్రాణం పోయేవరకు పోరాడిన వ్యక్తి నాగూర్ సాహెబ్ అని తలుచుకుంటూ ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, వ్యకాసం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు కాకు వెంకటయ్య, జి.శ్రీనివాసులు, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గంటా లక్ష్మీపతి, సిపిఎం జిల్లా కమిటీ మెంబర్ టి.దయాకర్, ఎంపిటిసి కాకు విజయమ్మ, ఐద్వా సభ్యులు కామాక్షమ్మ, దుత్తలూరు పార్టీ కార్యదర్శి మల్లికార్జున, వింజమూరు కార్యదర్శి బయన్న, వరికుంటపాడు కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు, ఉదయగిరి కార్యదర్శి ఫరుద్దీన్ భాష, కోడె రమణయ్య, లక్కు ప్రసాద్‌రెడ్డి, చింతనబోయిన రత్తయ్య, చెన్నకేశవులు, నాయబ్, మజీద్, ఎస్ఎఫ్ఐ నాయకులు కె.వి.కృష్ణ, మధు, నాగేశ్వర రావు, యుటిఎఫ్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ఏడుకొండలు, శ్రీనివాసులు, రంతూ జానీ, సిఐటియు నాయకులు రమణ, నాగేశ్వరరావు, రామకృష్ణారెడ్డి, పలు నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, తదితరులు నాగూర్ సాహెబ్ భౌతిక కాయానికి నివాళులర్పించారు.



నాగూర్‌సాహెబ్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి-జలదంకి : రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, సీతారామపురం మండలం బసినేనిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అగ్నిగుండాల నాగూర్ సాహెబ్ నిన్న చేనుకు నీళ్లు వేస్తూ ఎండబెట్ట తగిలి ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరమని వ్యకాసం నాయకులు తెలియజేశారు. ఆయన మృతికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి, రైతు సంఘం మండలం కార్యదర్శి గడ్డం మాల్యాద్రి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

దళితులకు రక్షణ కరువు

ప్రజాశక్తి-బిట్రగుంట : వైసిపి ప్రభుత్వం దళితులకు రక్షణ లేకుండా పోయిందని దళిత సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లి పేర్కొన్నారు. కడపలో జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి అచ్చన్నను హత మార్చినందుకు నిరసన కార్యక్రమాన్ని బోగోలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత, గిరిజనులపై దాడులు పెరిగాయని, కడపలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా పని చేస్తున్న అచ్చన్న తోటి ఉద్యోగస్తులు తప్పు చేశారని సస్పెండ్ చేసినందుకు ఆ ఉద్యోగస్తులు అతి దారుణంగా చంపిన, ఇంతవరకు ప్రభుత్వం చర్యలు తీసుకోక పోవడం ప్రభుత్వం వైఫల్యమన్నారు. బత్తుల రవి చంద్ర, గోపాల్, అశోక్, జార్జి పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు ఇంటర్ పరీక్షలు ముగిశాయని ఎఐఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కిరణ్ పేర్కొన్నారు. బుధవారం రెండవ సంవత్సరం ఇంటర్ విద్యార్థులు కెమిస్ట్రీ పరీక్షలు ప్రశాంత వాతావరణం ముగిశాయన్నారు. చివరి రోజు ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులు మొత్తం 278 మంది హాజరు కావాల్సి ఉండగా 272 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారంతో ముగిసినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వాసుబాబు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ చివరి పరీక్ష పట్టణంలోని 4 పరీక్ష కేంద్రాలలో నిర్వహించగా 29మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు.

అటవీ సంరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు



వైద్యం నిర్వహిస్తున్న డాక్టర్ గోపీనాథ్

మండలంలోని సింగనపల్లి బిసి కాలనీలో అడవి నిప్పు ప్రగతికి ముప్పు, వన్యప్రాణి ఎర్ర చందనం సంరక్షణపై డిప్యూటీ రేంజ్ అధికారి, కదిరినాయుడు పల్లి సెక్షన్ ఆఫీసర్ కె.రవీంద్రబాబు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతాలను అన్యాక్రాంతం చేస్తుండడం తో స్వేచ్ఛగా తిరిగే జంతుజాలానికి రక్షణ కరువైందన్నారు. మనుషుల దాడుల నుండి వేట నుండి తప్పించు కుంటూ అడవులలో స్థావరాలు ఏర్పాటు చేసుకుని జీవించిన జంతు జాలానికి నేడు తమ ఉనికిని కాపాడు కోవడం కష్టమవు తుందని తెలిపారు. మాంసం కోసం వినోదం కోసం మానవులు అనేక రకాలు గా జంతువులు ప్రాణాలు తీస్తున్నారన్నా రు. గొర్రెలు, మేకల కాపరులు, అపరిచిత వ్యక్తులు అడవులలో సంచరిస్తూ సిగరెట్లు బీడీలు కాల్చి పడేయడంతో మంటలు చెలరేగి వృక్షాలు కాలిపోవడం వల్ల వన్య ప్రాణులకు సంరక్షణ లేకుండా పోయింది న్నారు. అడవులలో ప్లాస్టిక్ నిషేధం, బాణాసంచా, టపాసులు కాల్చ రాదని, వన్యప్రాణులను వేటాడరాదని ప్రజలకు సూచించారు. అడవులను కాపాడేందుకు ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతుంద న్నారు. అంతరించి పోతున్న మొక్కలను కాపాడాలన్నారు. అడవు లను, జంతువులను కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలియజేశారు. స్వర్గధ వల్ల ఎర్రచందనం అంతరించి పోతుందని చెట్లు నరుకుతున్నట్లు సమాచారం వచ్చినట్లు అటవీ శాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు. అడవుల్లో చెట్లను నరికి వేయడం వల్ల వర్షాలు తగ్గుతాయని, అడవుల్లో చెట్లు లేక పోవడం వల్ల పక్షులు జంతువులు గ్రామాలకు వస్తున్నాయన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ గోపీనాథ్ రోగులను పరీక్షించి ఉచితంగా మందుల ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పివి రమణయ్య, సింగనపల్లి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు ఎన్ శివకుమారి, శివరామరాజు మల్లికార్జున, సంపత్, హెల్త్ సూపర్వైజర్లు సైదా, ఖాజా మొహిద్దీన్, అంకిరెడ్డి పాల్గొన్నారు.

చలో ఢిల్లీ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఏప్రిల్ 5వ తేదీన సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం చలో ఢిల్లీ వాల్‌పోస్టర్లను ఇందుకూరుపేట మండలం ఆటోస్టాండ్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలమైన 4 లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందన్నారు. దీనికి వ్యతిరేకంగా కార్మికవర్గం అంతా ఐక్యమై పోరాటాల నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుకరించడం చౌకగా అదానీ, అంబానీలకు అప్పజెప్పడమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రధాన కర్తవ్యంగా మారిందని దుయ్యబట్టారు. వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్లకు లాభాలు ఆర్జించే విధానాలను గురి చేస్తున్నారని వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టి ప్రజల ఆరోగ్య కారణాలు ఎదుర్కొనే పరిస్థితులను సృష్టించి బిజెపి ద్వారా కార్పొరేట్లకు లక్షలాది కోట్లు సంపాదించిపెట్టే విధానాల్లో మోడీ ఉన్నాడని ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు ఏప్రిల్ 5వ తేదీన చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల అధ్యక్షు లు మైపాటి కోటేశ్వరరావు, సిఐటియు మండల లీగల్ అడ్వైజర్ శ్యామ్ రెడ్డి, సిఐటియు మండల అధ్యక్షులు చాన్‌బాషా, కార్యదర్శి మనోహర్, కోనేటి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న లే అవుట్‌లలో అక్రమాలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

పేదవాడి సొంత ఇంటి కలను నెరవేర్చే లక్ష్యంతో ఏర్పాటు చేశామని చెప్పుకుంటున్న జగనన్న లేఅవుట్లు వైసిపి నాయకుల జేబులు నింపడానికి ఉపయోగపడుతున్నాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టివివి ప్రసాద్ విమర్శించారు. బుధవారం ఇందుకూరుపేట బిసి కాలనీలోని జగనన్న లేఅవుట్‌ను సిపిఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా సిఐటియు అధ్యక్షులు టివివి ప్రసాద్ మాట్లాడుతూ ఇందుకూరుపేట బిట్-2 బీసీ కాలనీ జగనన్న లేఅవుట్‌లో బొచ్చు అమృత అనే దళిత మహిళకు ఇచ్చిన స్థలంలో ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఇచ్చిన డబ్బులను, ఇంటి నిర్మాణ సామాగ్రిని కొత్తూరు మండల వైసిపి నాయకులు శ్రీనివాసులు రెడ్డి తీసుకొని వారికి ఇల్లు నిర్మించకుండా తాస్కారం చేస్తున్నారని తెలిపారు. బాధితులు ప్రభుత్వం తమకు ఇచ్చిన డబ్బులను ఇంటి నిర్మాణ సామగ్రిని తమకు ఇస్తే తామే నిర్మించుకుంటామని అడగగా.. ఇచ్చిన ఇంటి స్థలాన్ని రద్దు చేయిస్తా అని, ఇంటినిర్మాణం జరగకుండా చూస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. బాధితులు ఈ విషయంపై మండల అధికారులకు సైతం తెలియజేసిన అధికార పార్టీ నాయకులు కావడంతో అధికారులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తక్షణమే ఇందుకూరుపేట బిట్2 కొత్తూరు జగనన్న లేఅవుట్‌లో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మండల కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా, సిపిఎం నాయకులు మైపాటి కోటేశ్వరరావు, శ్యామ్‌రెడ్డి, కోనేటి వెంకయ్య, చాన్‌బాషా, మనోహర్, తదితరులున్నారు.



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ఉచిత నేత్ర, దంత పరీక్షలు

ప్రజాశక్తి-కోవూరు : జిల్లాలోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 25వ తేదీ నుంచి నిర్వహించబడుతున్న స్పెషల్ క్యాంప్‌లో భాగంగా మండలంలోని పాటూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఉచిత నేత్ర, దంత పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సందీప్‌కుమార్ బుధవారం ప్రకటనతో తెలియజేశారు. నెల్లూరు నగరంలోని కొండారెడ్డి దంత వైద్యశాలకు చెందిన దంత వైద్య నిపుణులు డాక్టర్ దివ్య రెడ్డి, పాటూరు గ్రామస్తులకు ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించి దంతాల ఆరోగ్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించి స్మార్ట్ ఐ విజన్ నేత్ర వైద్యశాల నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ బి రాజేంద్ర రెడ్డి ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు సూచించారు. పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వెంకటేశ్వర్లు నాయుడు సహాయ ఉపాధ్యాయులు ఎస్.కె ఆలీ, వీఆర్వో రమణమ్మ పాల్గొన్నారు ఇలాంటి సామాజిక ప్రయోజనం కోసం మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన గీతాంజలి కళాశాల యాజమా న్యానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ వై.మురళీకష్ణ పర్యవేక్షించారు. కళాశాల అండ్ హెచ్ విభాగ్యపతి డాక్టర్ పిఎం కిషోర్ పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి బుధవారం లబ్దిదారులకు అందచేశారు. మండల కేంద్రమైన ఎఎస్‌పేటకు చెందిన కేతుబోయిన సురేష్ తమ కుమారుడు దేవాన్స్ కాక్లియర్ ఇంప్లాంటేషన్ కోసం ముఖ్యమంత్రి సహాయనిధి కింద నగదు మంజూరు చేయించాలని ఎఎస్‌పేట వైసిపి నాయకుల ద్వారా ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన మేకపాటి విక్రమ్ రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లి లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ముందస్తు నగదు రూ.5.30 లక్షలు మంజూరు చేయించారు.

టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాశక్తి-సీతారామపురం : తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక బస్టాండ్ కూడలి వద్ద మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండా ఆవిష్కరణ చేసి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు టిడిపి పార్టీని స్థాపించి ప్రపంచ నలమూలల తెలుగుజాతి ఖ్యాతిని పెంచారన్నారు. పార్టీ పగ్గాలు చేపట్టిన జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టారని ప్రపంచ దేశాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా పరిపాలన చేశారన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వాన్ని విద్యావంతులు, ఉద్యోగులు, ప్రజలు ఏ విధంగా వ్యతిరేకిస్తున్నారో కొద్దిరోజుల క్రితం జరిగిన ఎంఎల్‌సి ఎన్నికలే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ మార్పు కోరుకుంటున్నారని 2024 ఎన్నికలలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కలివేల జ్యోతి, సర్పంచులు కే.భాగ్యమ్మ ఆదయ్య, మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, సీనియర్ నాయకులు వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, జాషువా, తురక వెంకటేశ్వర్లు, బాలస్వామి, ఇజ్రాయిల్, జయరాంరెడ్డి, రమణారెడ్డి, తెలుగు యువత నాయకుడు సుమన్, రఘురామయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-బిట్రగుంట : తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం మండల అధ్యక్షుడు మాల్యాపాటి నాగేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు చిత్ర పటానికి మాలవేసి కేక్ కట్ చేశారు. సీనియర్ నాయకులు బత్తల రామయ్య, గనిపినేని చంద్రమౌళి, మస్తాన్ బీ కోవూరుపల్లె నాటకారని శీనయ్య ను శాలువలు పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో కోటా వెంకరెడ్డి, లేళ్లపల్లి సుధీర్ బాబు, బడుగు వెంకయ్య, కాండ్రా రఘురామనాయుడు, ఇందూపూరు తిరుపతిరెడ్డి, ధన్యాసి శ్రీధర్, పుట్టా సుబ్బారావు, యర్రం వెంకటేశ్వర రెడ్డి, పొట్టేళ్ల హరిబాబు, ఆవుల సురేష్, నాటకరాణి రంగయ్య, కరిపిరెడ్డి సుబ్బారెడ్డి, ఇండ్ల శీనయ్య, పులి సుబ్బారావు, కండ్లగుంట హజరత్తయ్య, నాటకరాణి భాస్కర్, కుంచాల తిరుమలేష్, నాటకారని తిరుపతి చెప్పు, చల్లా క్రాంతి, యూ.రవి, గోసాల శ్యామ్, కత్తుల.నరసింహారావు కలవకూరి మోహన్, వంటేరు ప్రసన్న, సంధాని, వంటేరు పెనుగొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-జలదంకి : తెలుగుదేశం పార్టీ 41వ వేడుకలను బుధవారం జలదంకిలోని టిడిపి ఆఫీసులో మండలం అధ్యక్షులు మధురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూనూరు భాస్కర్ రెడ్డి, మందపల్లి మాల్యాద్రి, పచ్చ పెంచల నాయుడు, వినోద్ నాయుడు, ప్రవీణ్, ఎం.సుబ్బారెడ్డి, ఎం.నారాయణ, ఉన్నాం రవి, తిరుమలరెడ్డి, వేగూరి రఘు, సూరి, శేషారెడ్డి, కృష్ణారెడ్డి, కొండప నాయుడు, అక్కుల మహేష్, మనోజ్ నాయుడు, వినోద్, కావలి ప్రభాకర్, తిరుపాలు, గుణపాటి వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాడిన పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమేనని తెలుగుదేశం రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరులోని బస్టాండ్ సెంటర్ ప్రాంగణంలో టిడిపి జెండా ఎగురవేసి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రూరల్ ప్రధాన కార్యదర్శి కేతా విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ నందమూరి తారక రామారావు రాజకీయ ప్రవేశం, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ చరిత్ర గురించి తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజ రెడ్డి, నెల్లూరు పార్లమెంటు తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి మద్దినేని నారాయణ, సీనియర్ నాయకులు మాదాల మస్తాన్‌నాయుడు, తోడేటి వెంకటయ్య, మాజీ కౌన్సిలర్ నాగభూషణమ్మ, తోడేటి పెంచలయ్య, తాటిపర్తి పెంచలయ్య, ప్రవీణ్, సాగర్, బొగ్గవరపు నారాయణ, నవీనేని పెంచలయ్య, రామారావు, సత్యం, గోరి షబ్బీర్ శేషారెడ్డి సుధాకర్ మనోజ్, మస్తాన్వలి, రవుప్పు, శంకర్ రెడ్డి, పట్లూరి రమణయ్య, కోమల, ప్రసాద్, కృష్ణారెడ్డి, ఎం.శంకర్ రెడ్డి, నజీర్, తోమాటి సత్యం, బి.ప్రవీణ్, ఖాజా మస్తాన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత బిఎస్ఆర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అన్న నందమూరి తారకరామారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, జిల్లాఅధికార ప్రతినిధి చంద్రా వెంకట సుబ్బా నాయుడు, సీనియర్ నాయకులు వల్లూరు వెంకట రమణా రెడ్డి, కౌన్సిలర్ గౌస్‌బాషా, పల్లవలు జయకర్ తదితరులున్నారు.



ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఎదురుగా బుధవారం తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించి శిలాఫలకం వద్ద పసుపు జెండాను ఎగరవేశారు. తదుపరి ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేసి ఎన్‌టిఆర్ రాష్ట్రానికి చేసిన సేవలను అలాగే స్మృతులను వివరించారు. పాత బస్టాండ్ సెంటర్ కూడలిలో కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి సభ్యులు బీద గిరిధర్ మాట్లాడుతూ తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన ఏకైక వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ప్రశంసించారు. కార్యక్రమంలో నాయకులు బండి శ్రీనివాసులు రెడ్డి, అరగల రమణయ్య, రామిశెట్టి కృష్ణచైతన్య, పాలిశెట్టి, నాయుడు తదితరులు ఉన్నారు.



ప్రజాశక్తి-కావలి : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం కావలి నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు ఆధ్వర్యంలో ట్రంక్ రోడ్డులోని నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా నందమూరి తారక రామారావు విగ్రహానికి గజమాలలువేసి, జోహార్ ఎన్‌టిఆర్, అమర్ రహే ఎన్‌టిఆర్ అనే నినాదాలు చేశారు. పార్టీ కార్యాలయంలో టిడిపి జెండాను ఆవిష్కరించి, భారీ కేక్‌ను కట్ చేశారు. భారీ సంఖ్యలో పాల్గొన్న టిడిపి శ్రేణుల సమక్షంలో 1983 నుంచి ఉన్న సీనియర్ టిడిపి నాయకులు జ్వాలా సుబ్రహ్మణ్యం, అన్నదాత మణి, డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు, తదితర కార్యకర్తలను సన్మానించారు.

ప్రజాశక్తి-కావలి : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కావలి రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తుమ్మలపెంటలోని ఎన్‌టిఆర్ విగ్రహం సెంటర్ వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : నందమూరి తారక రామారావు ఆశయాలను పార్టీని ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన అన్ని విధాల ముందుకు ప్రయాణం సాగిస్తున్న జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్పి చైర్మన్ చెంచలబాబుయాదవ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మండల అధ్యక్షులు చింతన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న చెంచలబాబు యాదవ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎంఎల్‌ఎ ఎన్నికల్లో టిడిపి బలపరిచిన ముగ్గురు అభ్యర్థులు అఖండ మెజార్టీ సాధించడం జరిగిందంటే ఇక జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి కొనసాగే నైతిక హక్కు లేదని విమర్శించారు. జరిగిన శాసనసభ్యుల కోటా ఎన్నికల్లో టిడిపి ఘనవిజయం సాధించిందన్నారు. 175 స్థానాలు గెలుస్తామని ప్రగల్ బాలు పలకడం కాదని సొంత రాయలసీమలో జరిగిన పట్టభద్రుల ఎన్నికలు మీరు ఘోరంగా ఓడిపోయారని దుయ్యబట్టారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలలో నమ్మకం విశ్వాసం కోల్పోయారని ఈనాడు నారా చంద్రబాబు నాయుడు ఒక్క పిలుపునిస్తే జగన్మోహన్ రెడ్డి కార్యాలయంను మూత వేసుకొనే పరిస్థితి నెలకొందని ధ్వజమెత్తారు. నాలుగు సంవత్సరాలు గడుస్తున్న రాష్ట్రానికి రాజధాని పరిశ్రమలు గానీ ఎటువంటి సంక్షేమ లేదని తమ పార్టీ ఎంఎల్‌ఎలు కాకా రాష్ట్ర ప్రజలు కూడా ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయారని దుయ్యబట్టారు. జగన్ ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలు జరిపిన పతనం కాక తప్పదని 2024లో నారా చంద్రబాబు నాయుడు అఖండ విజయం సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రానికి స్వాపరి పరిపాలన అందిస్తారన్నారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి భారీగా పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీ నాయకులు రియాజ్ ఎస్‌సిసెల్ నాయకులు రాజా నరసింహులు, ఓబుల్‌రెడ్డి, బిసి నాయకులు నరసింహారాజు, బొజ్జ నరసింహులు వెంకటస్వామి ఖాన్నా, మాబాషా, శివకృష్ణ రామ్మోహన్, జల్సా పులి, సందాని తదితరులు పాల్గొన్నారు.